

# మనం


## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 15 | నవంబర్ | 2023 | పేజీలు: 10


# ప్రజాస్వామ్యం గెలవాలి

**కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ కష్టాలు తప్పవు...**



- రైతు బంధుకు రాం రాం
- అరకొర కరెంటే దిక్కు
- దళిత బంధుకు జైభీమ్
- పైరవీకారులు కావాలా... మంచి ప్రభుత్వం కావాలా
- హాలియా బహిరంగ సభలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు
- జానారెడ్డి పై సున్నితంగా విసుర్లు





**హాలియా నవంబర్ 14(మనం న్యూస్):** తెలంగాణ రైతులకు, ప్రజాలకు పెను ప్రమాదం పొంచి ఉంది. కాంగ్రెస్ ఉండదు. రైతు బంధుకు రాం రాం. దళిత బంధుకు జై బీమ్ తప్పదు, మూడు గంటల కరెంటే దిక్కు, 10 హెచ్‌పి మోటార్లు పెట్టుకోవాలి. ఒక్క సారి ఆలోచించండి, దళారీ రాజ్యం మళ్లీ కావాలా? పైరవీల రాజ్యం కావాలా? మంచి చేసే పార్టీ కావాలా? చెడు చేసే సర్కారు కావాలా? ఆలోచించండి, ఎన్నికలు వస్తూంటాయి.. పోతాయి.. అంతిమంగా ప్రజాస్వామ్యం గెలవాలి.. ఓటు అనేది తల రాతలు మారుస్తుంది..మంచి చెడు ఆలోచన చేసి ఓటయ్యాలి...ఎన్నికల్లో అన్ని పార్టీలు పోటీ చేస్తాయి..అభ్యర్థి ఎవరు ఎలాంటి వారు అనేది ఆలోచన చేయాలి.. పార్టీలు చరిత్ర ఎంది అనేది ఆలోచన చేయాలి...రాష్ట్రం సురక్షితంగా ఉండాలి అంటే మంచి పార్టీకి ఓటయ్యాలి... అని సీఎం కేసీఆర్ ప్రజలను ప్రశ్నించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ ంలోని హాలియాలో మంగళవారం జరిగిన ప్రజాశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలోనే అంతా నష్టమే జరిగిందని, మళ్లీ జనాన్ని దెబ్బతీయాలనే పన్నాగంతో వస్తున్నారని మండిపడ్డారు. రైతులకు మేలు చేసే ధరణి వద్దట... అత్యంత కీలక ధరణి పోర్టల్ వద్దంటున్నారని. రాహుల్ **మిగతా 2లో...**

## ఓటర్ స్లిప్పుల పంపిణి పర్యవేక్షణకు నోడల్ అధికారి





**సూర్యాపేట నవంబర్ 14 మనం ప్రతినిధిః** ఓటర్ స్లిప్పుల పంపిణి పర్యవేక్షణ కొరకు నోడల్ అధికారిని నియమించాలని, పంపిణి విషయంలో పిర్యాధులు ఉంటే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. మంగళవారం హైదారాబాద్ నుండి వెబ్ క్యాస్టింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణి పై జిల్లా ఎన్నికల అధికారులతో విడియో కాన్ఫిరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... గతంలో ఓటర్ స్లిప్పులు అందలేదని అనేక పిర్యాధులు అందాయని, దానిని గుర్తించి మరోకసారి పోరపాటు జరుగకుండా ముందస్తుగా ఓటర్లకు పంపిణి చేయాలని పేర్కోన్నారు. వివిధ రాజకీయ పార్టీల బిఎల్ఎలను ఇందులో భాగస్వామ్య చేయాలన్నారు. ఎవరైన పిర్యాధు చేస్తే, అందుకు తీసుకున్న చర్యలను రిజిస్టర్ చేయాలని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు సి విజిల్ యాప్‌పై అవగాహన కల్పించాలని, విసృతంగా ప్రచారం చేయాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘన, ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించుకునేందుకు యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, అధనపు కలెక్టర్ ప్రియాంక, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

**ఆర్వో కార్యాలయాన్ని పరిశీలించిన విజయ్ నట్కే**

సూర్యాపేట అసెంబ్లీ పరిధిలోని ఎన్నికల ఏర్పాట్లు పరిశీలనలో భాగంగా నియోజకవర్గ **మిగతా 2లో...**

## సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలలో నిఘాను పెంచాలిః డిఐజి ఫర్హత్ అబ్బాస్



**సూర్యాపేట నవంబర్ 14 మనం ప్రతినిధిః** జిల్లాలో మరికొన్నిరోజులలో జరగబోయే ఎన్నికలకు పోలీసులు అప్రమత్తంగా ఉండి బాధ్యతతో విధులు నిర్వహించాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో కట్టుదిట్టమైన నిఘాను పెంచాలని జిల్లా పోలీస్ పరశీలకులు, వెస్ట్ బెంగాల్ రాష్ట్ర క్యాడర్ డిఐజి ఫర్హత్ అబ్బాస్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమన్వయ్య సమావేశాన్ని ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఫర్హత్ మాట్లాడుతూ...... రానున్న 16 రోజులు ఎంతో కీలకమైనవని, ఇంకా బాగా పని చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరుగకుండా చూడాలని, ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరపాలని, ఎక్కడైన సమస్య తలెత్తితే ఆ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న **మిగతా 2లో...**

**చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా**

# కేటీఆర్ రోడ్ షో





- కరెంట్ కావాలా – కాంగ్రెస్ పార్టీ కావాలా..?
- చిరుమర్తి లింగయ్య గెలుపు ఖాయం అని ధీమా
- ఆరు గ్యారెంటీలు అంటే ఆరు నెలలకు ఒక సీఎం గ్యారెంటీ అంటూ కేటీఆర్ సెటైర్

**చిట్యాల, నవంబర్ 14(మనం న్యూస్):** నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల పట్టణంలో తెలంగాణ రాష్ట్ర పురపాలిక, ఐటీ శాఖ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం చిరుమర్తి లింగయ్య కు మద్దతుగా రోడ్ షోలో పాల్గొని మాట్లాడారు. ఎలక్షన్స్ అనగానే సంక్రాంతికి గంగిరెద్దు వాళ్ళు వచ్చినట్టు జనంలో లేని కాంగ్రెస్, బిజెపి పార్టీ వాళ్లు వచ్చి ఓట్లు అడుగుతారని విమర్శించారు. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు తెలివైన వారని, కరెంటు కావాలా? కాంగ్రెస్ పార్టీ కావాలా? అని ప్రశ్నించారు. తెలంగాణ రాకముందుకు **మిగతా 2లో...**

## తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్

– కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

– ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**3లో**

## ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేదిస్తున్న మంత్రి

- రాజకీయ దోపిడి దొంగలను తరిమికొట్టాలి
- బహుజన రాజ్యం బిఎస్పీతోనే సాధ్యం
- పేట నియోజవకర్గ ప్రజలు నీలి జెండాను గెలిపించే ఒదుకు సిద్ధం
- సెగ్మెంట్ పరిధిలోని పట్టణాలతో పాటు పలు గ్రామాలలో చేరికలు
- ఎన్నికల ప్రచారంలో బిఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్

**3లో**



## సిఎం కాన్వాయిని తనిఖీ చేసిన ఎస్ఎస్‌టి టీమ్

**తిరుమలగిరి నవంబ ర్ 14 మనం న్యూస్ః** శాసన సభ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని ఈదులపర్రె తంగా సమీపంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద మంగళవారం సిఎం కాన్వాయిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మహబుబాద్ జిల్లా తొర్రుర్ మండల కేంద్రంలో జరిగే సిఎం బహిరంగ సభకు వెళుతున్న వాహనాన్ని ఆపి పరిశీలించారు. ఈ తనిఖీల్లో జాన్ మహ్మద్, వీరన్న, జముదార్ తనీషా, తదితరులు పాల్గోన్నారు.

c m y k

## ఓటర్ స్లిప్పుల పంపిణి పర్యవేక్షణకు నోడల్ అధికారి

(మొదటి పేజి తరువాయి)

వ్యయపరిశీలకులు విజయ్ నట్కే మంగళవారం ఆర్వో కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థుల వ్యయాలను ప్రతిరోజు రిజిష్టర్‌లో నమోదుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో వీర బ్రహ్మాచారి, ఎఆర్ఓ శ్యాసుందర్‌రెడ్డి, తహసిల్దార్ కృష్ణయ్య, రంగారావు, తదితరులు పాల్గోన్నారు.

**పోలింగ్ కేంద్రాలు పరిశీలన**

త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఓటు వేసే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్ధేశించిన విధంగా మౌళిక వసతుల కల్పన సరిగా ఉండాలని సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు బాలకిషన్ ముండా అన్నారు. మంగళవారం సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని చివ్వెంల, పెన్ పహాడ్ మండలాలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఎన్నికల నియమావళిని తప్పకపాటించాలని, పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్, మరుగుదోడ్లు, విద్యుత్ దీపాలు, ఫ్యాన్‌లు, ర్యాంపులు ఉండాలని, కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, బ్లీచింగ్ చల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైజన్ అధికారి రమేష్‌నాయక్, రెవెన్యూ అధికారులు రామారావు, నవీన్, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలలో నిఘాను పెంచాలిః డిఐజి ఫర్హత్ అబ్బాస్

(మొదటి పేజి తరువాయి)

పోలీస్ అధికారిదే పూర్తి బాధ్యత అని పేర్కోన్నారు. చెక్ పోస్టులలో వాహానాల తనిఖీలు నిర్వహించి అక్రమ రవాణాలను అడ్డుకోవాలని, ప్రశాంతమైన ఎన్నికలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎస్పీ ఇప్పటివరకు నిర్వహించిన విధుల వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పీ నాగేశ్వర్రావు, డీఎస్పీలు నాగభూషణం, ప్రకాష్, రవి, శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్‌లు రాజేష్, మహేష్, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ఆశీర్వదించండి అండగా ఉంటాం



**సూర్యాపేట టౌన్ నవంబర్ 14 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లలా చూస్తు పరిపాలన సాగిస్తున్నారని, బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి కేసిఆర్ బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు, మరోసారి మంత్రి జగదీష్‌రెడ్డిని ఆశీర్వదించాలని మంత్రి సతిమణి గుంటకండ్ల సునీత అన్నారు. మంగళవారం పట్టణంలోని 17వ వార్డులో ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... రైతుబంధు, రైతుబీమా, ఉచిత 24 గంటల కరెంట్ వంటి పథకాలను కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. సూర్యాపేటలో మూసి మురికి నీటి నుండి ప్రజలకు విముక్తి కల్పించిన ఘనత మంత్రి జగదీష్‌రెడ్డిదేనని, 2014 ముందు పరిస్థితులు ప్రస్తుతం పేటలో అభివృద్ధిని ప్రజలు బేరిజు వేసుకోవాలని, ఓటు వేసే విషయంలో సరైన నిర్ణయం తీసుకుని వేయాలని కోరారు.

# ప్రజాస్వామ్యం గెలవాలి

(మొదటి పేజి తరువాయి)

గాంధీ, సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క ధరణి పోర్టల్ను బంగాళాఖాతంలో కలిపేస్తామని బాహటంగా చెబుతున్నారని కేసీఆర్ వివరించారు. ఇక ఉచిత కరెంటు వృథా అని మూడు గంటలు సరఫరా చేస్తే సరిపోతుందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అంటున్నాడని. 10 మోటార్లు పెట్టుకోవాలని సలహాలిస్తున్నారని, ఇది సాధ్యమా? అని కేసీఆర్ ప్రశ్నించారు. మాటమీద నిలబడని జానారెడ్డి... రెండేళ్లల్లో ఉచిత కరెంటు ఇస్తామని అసెంబ్లీలో చెబుతుంటే, రెండేళ్లు కాదు... నాలుగేళ్ళలోనూ ఉచిత కరెంటు ఇవ్వలేరని, ఒకవేళ మీరు ఇస్తే గులాబీ కండువా కప్పుకుని బిఆర్ఎస్ పార్టీలో చేరతానని చెప్పిన జానారెడ్డి మాట మీద నిలబడలేదని, ఇప్పుడు తానే ముఖ్యమంత్రి అవుతా అనే పంచరంగుల కలలు కంటున్నారని కేసీఆర్ ఎద్దేవా చేశారు. జానా రెడ్డి మంత్రిగా పని చేశారని, ఏనాడన్నా డిగ్రీ కాలేజీ తీసుకువచ్చారా? భగత్ తన ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, హాలియాలో ఎత్తిపోతల పథకం: కోసం శ్రమించారని, 5 వేల క్యూసెక్కుల సామర్థ్యాన్ని 24 వేలకు పెంచామని, ఈ ఎత్తిపోతల పథకం త్వరలో పూర్తవుతుందని, ఈ ప్రాజెక్టును నే ప్రారంభిస్తానని కేసీఆర్ వివరించారు. ఎవ్వరు అడొచ్చినా గెలిచేది బీఆర్ఎస్సే..., అభివృద్ధిని గుర్తించి ఓట్లు వేయాలని కేసీఆర్ సూచించారు. హడావిడిగా అబద్దాలతో బద్నాంలతో కాంగ్రెస్ ప్రచారాన్ని నమ్మి ఆగం ఆగంగా ఓట్లు వేమొద్దని కేసీఆర్ ప్రజలకు వివ రించారు. కాంగ్రెస్ పార్టీ వ స్తే... ఇక అన్నీ కష్టాలే నని, అభివృద్ధితో పని లేదని, పైరవీలు, దళారీ అదే రాజ్యం వేస్తుందని కేసీఆర్ హెచ్చరించారు. ఇక్కడ 24 గంటలు.. కర్నాటకలో 5 గంటలు ఇక కర్నాట ఉప ముఖ్య మంత్రి వీకే శివకుమార్ వచ్చి తమ రాష్ట్రంలో ఐదు గంటలు ఉచితంగా కరెంటు ఇస్తున్నామని చెబుతున్నారని, కానీ తెలంగాణాలో 24 గంటలు ఉచితంగా కరెంటు ఇస్తు న్నామని ఆయనకు తెలీదన్నారు. తెలంగాణలో రైతులు బాగుంటే, రాష్ట్రం బాగు పడుతుందని, రైతులకు మేలు జరగాలని రైతు బంధు, రైతు బీమా, ధరణ్ పోర్టల్ ను తీసుకువస్తే, కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటున్నారని కేసీఆర్ వివరించారు. ఇప్పుడు కరెంటు సమస్య లేదు. నీటి తీరువా సమస్యలేదు. నీటి తీరువాను రద్దు చేశాం. రైతులకు మేలు కోసమే బిఆర్ఎస్ పని చేస్తోందని, ఉచిత కరెంటును వృథా అనే నాయకుడు కావాలా? కరెంటు ఇచ్చే నాయకుడు కావాలా? ఒక్కసారి ఆలో చించండి. అని కేసీఆర్ అన్నారు.

# చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా కేటీఆర్ రోడ్ షో

(మొదటి పేజి తరువాయి)

కరెంటు పరిస్థితి ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉంది అని ప్రశ్నించారు. 24 గంటల కరెంటు ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కావాలంటే బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి చిరుమర్తి లింగయ్య ని గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేయాలి అన్నారు. 24 గంటల కరెంటు ఇవ్వనందుకా, సాగునీరు, ఇంటింటికి త్రాగునీరు ఇవ్వనందుకా, ఆసరా పింఛన్లు ఇవ్వనందుకా, రైతుబంధు, రైతు బీమా పథకాలు అమలు చేయనం దుకు ఓటు వేయాలా అని అడిగారు. స్థిరమైన పాలన లేకపోతే రాష్ట్రం ఆగమవుతుందని అన్నారు. కాంగ్రెస్ నేతలకు కర్ణాటక నుంచి, కాంట్రాక్టర్ల నుంచి, డబ్బులు వస్తున్నాయని ఆరోపిం చారు. డబ్బు మదంతో కోమటిరెడ్డి బ్రదర్స్ మాట్లాడు తున్నారని విమర్శించారు. నకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు టీవీల్లో బలిసి కొట్టుకుంటున్నారని ఘాటు వాక్యలు చేశారు. మూడోసారి కేసిఆర్ ని గెలిపిస్తే పేద ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉంటే కేసీఆర్ బీమా అందుతుందన్నారు. రైతు కూలీలకు భూమి లేకున్నా కూడా బీమా వర్తిస్తుందన్నారు. అన్నపూర్ణ స్కీం కింద పేదలకు సన్న బియ్యం ఇస్తామని చెప్పారు. ప్రతి ఆడబిడ్డ కు నెలకు 3 వేలు ఇస్తామని, డిసెంబర్ 3 తర్వాత రైతుబంధు రూపాయలు 16,000 వస్తుందని, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వస్తుందని చెప్పారు. చిరుమర్తిని గెలిపిస్తే చిట్యాల లో పాలిటెక్నిక్ కళాశాల, ఫ్లై ఓవర్ వస్తుందన్నారు. అలాగే ఉదయ సముద్రం పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాలువలు అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, వివిధ కంపెనీలను తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ కు ఓటేస్తే ముఖ్యమంత్రి ఎవరో తెలియదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీలో నల్లగొండ జిల్లాలోనే నలుగురు ముఖ్య మంత్రి బరిలో ఉన్నారని, బిఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ ఒక్కడే ముఖ్యమంత్రి అని, పోటీలో లేని జానారెడ్డి కూడా ముఖ్యమంత్రి బరిలో ఉన్నాడంట అని సెటైర్లు వేశారు. నల్లగొండలో గెలిచేది కంచర్ల భూపాల్ రెడ్డి, మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ కి ఓటమి తప్పదు అన్నారు. ఆరు గ్యారెంటీలు అంటే ఆరు నెలలకు ఒక సీఎం గ్యారెంటీ అంటూ మంత్రి కేటీఆర్ సెటైర్ వేశారు.

నకిరేకల్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో తనను ఓడించదానికి అరాచక శక్తులన్నీ ఒకటయ్యాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ల సహకారంతో వేలకోట్ల నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని అన్నారు. నియోజకవర్గ ప్రజలే నా బలం, బలగం అని, ప్రజల్లో నే చివరి వరకు ఉంటానని చిరుమర్తి లింగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి, భువనగిరి జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకుడు చెరకు సుధాకర్ గౌడ్ ఉన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లను కట్టుదిట్టంగా అమలు చేయాలి



**పెన్‌పహాడ్ నవంబర్ 14 మనం న్యూస్:** ఎన్నికల జరగనున్న నేపథ్యంలో కట్టదిట్టమైన భధ్రత ఏర్పాట్లను చేయాలని రాష్ట్ర ఎన్నికల అడ్వజర్ బాలకిషన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సింగిరెడ్డి పాలెం, పెన్‌పహాడ్ గ్రామాలలో ఉన్న ఐదు పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని పోలీస్‌స్టేషన్‌లలో వసతులకు టాయిలేట్స్, కరెంట్, తదితర వసతులను పరిశీలించారు. పారదర్శకతతో కూడిన ఎన్నికలు నిర్వాహణకై పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ రవి, కృష్ణరెడ్డి, బిఎల్ఓలు తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుంది



– బీఆర్ఎస్ పార్టీ గెలుపు శక్తివంచన లేకుండా కృషి చేయాలి

– బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు

**పాలకీడు,నవంబర్14,మనంన్యూస్:** తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు నాయకులు, కార్యకర్తలు, బూత్‌కన్వీనర్లు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాలు శక్తివంచన లేకుండా పనిచేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికి విసృతంగా తీసుకెళ్ళాలన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేయాలని మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమని హుజూర్‌నగర్‌లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామని ప్రతిఒక్కరికి అండగా ఉంటానన్నారు. మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కిష్టపాటి అంజిరెడ్డి, మండల ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తున్న మంత్రి

- రాజకీయ దోపిడి దొంగలను తరిమికొట్టాలి
- బహుజన రాజ్యం బిఎస్పీతోనే సాధ్యం
- పేట నియోజవకర్గ ప్రజలు నీలి జెండాను గెలిపించేందుకు సిద్ధం
- సెగ్మెంట్ పరిధిలోని పట్టణాలతో పాటు పలు గ్రామాలలో చేరికలు
- ఎన్నికల ప్రచారంలో బిఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్







**సూర్యాపేట నవంబర్ 14 మనం ప్రతినిధి:** ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజల్లో ఎండగడుతున్న వారిపై స్థానిక మంత్రి కేసులు పెట్టి వేదిస్తున్నాడని, మరో 20 రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు చరమగీతం పాడారని బిఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. మంగళవారం చివ్వెంల మండల పరిధిలోని మంగలి, వాల్య, జగన్, లక్ష్మీ నాయక్, గుడి, బిడి, పుణ్యానాయక్, జువ్విచెట్టు, జెండాబావ్‌సింగ్, గులాకి తండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనాలను ఉద్దేశించి మాట్లాడుతూ..... రాజకీయ దొంగలను తరిమికొట్టే రోజు ఆసన్నమైందని, ఇది కేవలం ఓట్ల ద్వారానే, అవినీతి రహిత ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని, ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో సరైన అభ్యర్థిని ఆలోచించి ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు. మంత్రి జగదీష్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడని, అనుచరుల ఆగడాలకు అడ్డుకట్ట వేయకుండా ప్రజలపై ఊసిగొలుపుతు, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. బహుజనులకు రాజ్యాధికారం రావాలంటే అది ఒక బిఎస్పీ పార్టీ వల్లే జరుగుతుందని, స్థానికునిడైన తనకు ఓటు వేసి అసెంబ్లీ కి పంపాలని తెలిపారు. గత ఎన్నికల్లో నియోజకవర్గానికి ఏమాత్రం సంబంధంలేని నాయకున్ని గెలిపించి సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యాయరని, ఈ సారి ఆ తప్పు చేయకుండా సరైనా నాయకున్ని ఎన్నుకోవాలని తెలిపారు.

**నియోజకవర్గ వ్యాప్తంగా ఇతర పార్టీల నుండి బిఎస్పీలోకి చేరికలు**

నియోజకవర్గ పరిధిలోని పెన్‌పహాడ్ మండల, అనంతారం, పోట్లపహాడ్, అనాజీ పురం, చిదేళ్ల, చివ్వెంల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్, పేట రూరల్‌లోని టేకుమట్ల, కోమటికుంట, అదేవిధంగా జిల్లా కేంద్రంలోని రెండోవార్డులకు చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలలోని పలువురు నాయకులు, కార్యకర్తలతో పాటు సర్పంచ్, మాజీ సర్పంచ్‌లు తమ అనుచర గణంతో 500 పై చిలుకు మంది బిఎస్పీపార్టీలో పెద్ద ఎత్తున చేరారు. ఈ సందర్భంగా వట్టె పార్టీ కండువకప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో నూకల సైదులు, నవీన్, అంజయ్య, నరేష్, వీరస్వామి, లింగయ్య, లచ్చయ్య, కాశయ్య, మట్టయ్య, ముత్త య్య, షేక్ హుస్సేన్, మధు, శ్రీకాంత్, నాగేశ్వర్రావు, జగన్, ముదిరాజ్ సంఘంనుండి అధనంగా వందమంది ఆ సంఘ నాయకులు, కార్యకర్తలు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

**మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వట్టె**

చివ్వెంల మండల పరిధిలోని వట్టికాంపాడుకు చెందిన డప్పుకు పెద్ద వెంకయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయంతెలుసుకున్న బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్

– కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

– ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి





**చింతలపాలెం/హుజూర్‌నగర్, నవంబర్14, మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి అక్రమాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చింతలపాలెం మండలంలో మల్లారెడ్డిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బూత్‌స్థాయి ముఖ్యకార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాల వల్లనే తెలంగాణలో కాంగ్రెస్‌కు సానుకూల పవనాలు వీస్తున్నాయని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని ముఖ్యనాయకులు, కార్యకర్తలు బూత్‌స్థాయిలో సమర్థవంతంగా పనిచేసి కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి పోలీసులను అడ్డం పెట్టుకుని అవినీతి అక్రమాలను ప్రశ్నించిన వారిపై దొంగకేసులు పెడుతున్నారని ప్రభుత్వ, ప్రైవేట్ భూములను తన అనుచరులతో కబ్జాలు చేయిస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం దోచుకున్నారని ఒక ఏకరం కూడా నీరుపారకు ండానే మేడిగడ్డ ప్రాజెక్టు నెర్రలు బారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6గ్యారెంటీ పథకాలు కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వివిధ పార్టీలన నుండి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, మూలగుండ్ల కృష్ణారెడ్డి, తొండపు శ్రీనివాస్‌రెడ్డి, సంగు సైదాహుస్సేన్, నజీర్, దేవభిక్షం, బడుగుల శ్రీనివాస్ రావు, షేక్, సైదాహుస్సేన్, రామకృష్ణ, సైదయ్య, కిషోర్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌లో చేరికలు...** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు దుండిగల నారాయణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 100కుటుంబాల మంగళవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్యనాయకులు సాముల శివారెడ్డి, అల్లం ప్రభాకర్‌రెడ్డి, యరగాని నాగన్న, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్,తన్నీరు మల్లిఖార్జున్, గెల్లి రవి, మేళ్ళచెర్వు ముక్కంటి తేజవత్ రవినాయక్, తదితరులు పాల్గొన్నారు.



# కీర్తి నర్సయ్య మృతికి సంతాపం తెలిపిన రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి

**పెన్‌పహాడ్, నవంబర్14(మనం న్యూస్):** పెన్‌పహాడ్ మండల పరిధిలోని చిదేళ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు కీర్తి ఎలమంచయ్య తండ్రి కీర్తి నర్సయ్య ఆనారోగ్యంతో బాదపడుతూ సోమవారం మృతి చెందగా ఈవిషయం తెలుసుకొని మంగళవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ఆయన మృతదేహానికి పూలవాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపి నర్సయ్య కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు. ఆయన వెంట ఎంపీపీ నెమ్మది బిక్షం, సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, మందడి నగేష్, తూముల ఇంద్రసేవరావు, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్రావు, రాధాకృష్ణ, గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు



**తిరుమలగిరి నవంబర్ 14 మనం న్యూస్:** మండల పరిధిలోని తొండగ్రామానికి చెందిన బిజెపి నాయకులు మంగళవారం పలువురు స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్ ఆధ్వర్యంలో గులాబి పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారిలో బూతం రవీందర్, మహేష్, ఉమేష్, ప్రవీన్, రాకేష్, సందీప్, గణేష్, నజీర్, ఉమేష్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్నేహలత, గోపాల్‌రెడ్డి, మల్లయ్య పాల్గోన్నారు.

## అయ్యప్ప ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**సూర్యాపేట టౌన్ నవంబర్ 14 మనం న్యూస్:** కార్తీక మాసంలో ఎంతో పవిత్రతో హిందు మతంలోని భక్తులు అయ్యప్ప మాల దారణం చేసి స్వామి కృపకటాక్షాలు పొందుతారని, ఎంతో నిష్టగా 41 రోజులు మాల దరించి శభరికి వెళ్లి మాల వితరణ చేస్తారని, ఇది హిందు మతంలో ఎంతో పవిత్రమైన మాల అని అయ్యప్ప ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమ నర్సయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని హైదారాబాద్ జాతీయ రహదారి నందుగల అయ్యప్ప ఆలయంలో కార్తీక మాసంలో 45 రోజుల పాటు మాల దారణ చేసిన స్వాములకు రూ. 5లక్షలతో అన్నధానం కార్యక్రమాన్ని ప్రముఖ పారిశ్రామిక వేత్త మీలా వాసుదేవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.....మాల దరించడం సమాజంలో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు హిందు సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. అన్నదానం కార్యక్రమానికి ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బెలిదే శ్రీనివాస్, కార్యదర్శి ఎల్గురి రాంబాబు, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, కేశవులు, విద్యాసాగర్, రాధాకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, సంపత్, నాగేశ్వరావు, రంగయ్య, తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం: సామేలు

### కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

### నలుగురు సర్పంచ్‌లు రాజీనామా



**జాజిరెడ్డిగూడెం, నవంబర్14(మనం న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేలు అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం, రామన్నగూడెం, సూర్యనాయక్‌తండ, కోమటిపల్లి గ్రామాల సర్పంచ్‌లు పాలేల్లి సురేష్, పీరమ్మ, లూనావత్ స్వాతిరవీందర్‌నాయక్, జాల నర్సయ్య, ఉప సర్పంచ్‌లు, జాజిరెడ్డిగూడెం, అర్వపల్లి, పర్సాయపల్లి, వేల్పుచర్ల, కొత్తగూడెం గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెందిన 500మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచార్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేల్పుల రమేష్, యూత్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ కొరపిడత ఐలయ్య పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**హుజూర్‌నగర్/గరిడేపల్లి, నవంబర్14,మనంన్యూస్‌:** పట్టణంలోని ఎండిఆర్ ఉన్నత పాఠశాల, పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాల, శ్రీ చైతన్య టెక్నోలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినివిద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలో పాల్గొన్ని మన భారతీయ సాంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఉత్సాహాన్ని ప్రదర్శించారు. అదేవిధంగా విద్యార్థులే స్వయం పాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా, సంబంధిత అధికారులుగా, రాజకీయ నాయకులుగా పాత్రలు వేశారు. అనంతరం విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సాంస్కృతిక కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండిఆర్ పాఠశాల కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి, ప్రిన్సిపల్ భూపాల్‌రెడ్డి, పెర ల్ పాఠశాల డిసి ప్రకాష్ మాట్లాడుతూ... విద్యార్థులు చిన్నతనం నుండి మన సంస్కృతి సంప్రదాయాలను అలవర్చుకోవాలని, చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం పోటీలో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిఉపాధ్యాయులు, నాన్‌టీచింగ్ స్టాప్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**గరిడేపల్లిలో....** మండల పరిధిలోని రాయినిగూడెం అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు జాతీయనాయకులు చాచా నెహ్రూ, మత్మాగాంధీ, అంబేద్కర్, ఝాన్సీ లక్ష్మీబాయ్‌గా వేశదారణ చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నాగమణి, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ పార్టీలో భారీగా చేరికలు



**మునుగోడు నవంబర్ 14 (మనం న్యూస్):** మునుగోడు నియోజక వర్గానికి చెందిన ఏఐసీసీ సభ్యురాలు కాంగ్రెస్ పార్టీ పాల్వాయి స్రవంతి తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీ కేటీఆర్ సమక్షంలో గులాబి కండువా కప్పుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే టికెట్ దక్కకపోవడంతో తీవ్ర నిరాశ ఎదురయింది మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్వాయి స్రవంతికి సముచిత స్థానం కల్పించకపోవడంతో బీఆర్ఎస్ పార్టీలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల నాయకులు మారగొని అంజయ్య గౌడ్, ఏలగలగూడెం ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్టియుసి అధ్యక్షులు జిట్టగోని మల్లేష్ యాదవ్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు అధ్యక్షులు గాదపాక అంజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మోహన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఈదులకంటి శంకర్ గౌడ్, ఆడెపు అంజయ్య, ఆడెపు నాగరాజు, బోయపల్లి లింగయ్య గౌడ్, జిట్టగోని స్వామి యాదవ్, ఓబీసీ సెల్ అధ్యక్షులు చోల్లేటి నరసింహ చారి, మునుగోడు మండల యూత్ నాయకులు మారగోని ఉదయ్ కుమార్ గౌడ్, మునుగోడు మండల యూత్ నాయకులు మేకల రాకేష్ రెడ్డి గొదల రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా బీఆర్‌ఎస్‌తోనే ప్రజల జీవితాల్లో వెలుగులు

- మీ బిడ్డనై వస్తున్నా అశీర్వదించండి అండగా ఉంటా.......
- బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్

**నడిగూడెం, నవంబర్14(మనం న్యూస్):** మీ బిడ్డనై వస్తున్న అశీర్వదించండి అండగా ఉంటానని కోదాడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని కేశవపురం వేణుగోపాలపురం, బృందావనపురం, నడిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కండ్లలా చూస్తు పరిపాలన



సాగిస్తున్నారని, బీఆర్ఎస్ అధికారంలో వస్తే తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు 24గంటల కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తారో 3గంటల కరెంటు ఇస్తామంటున్నా కాంగ్రెస్‌కు ఓటేస్తారో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వంని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగు నీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని గుర్తు చేశారు. ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, ఎంపీపీ యాతాకుల జ్యోతిమధుబాబు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కాసాని వెంకటేశ్వర్లు, సొసైటి ఛైర్మన్లు గోసుల రాజేష్, పుట్టా రమేష్, బీఆర్ఎస్ నాయకులు పాలడుగు ప్రసాద్, దేవబత్తిని సురేష్,ప్రసాద్, ఆనంతుల ఆంజనేయులు, మారుతి ఉపేందర్, బడేటి చంద్రయ్య, చలపతి, పాటకోట్ల నాగేశ్వర్‌రావు, పోటు ప్రసాద్, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకన్న, ఉపేందర్, బొల్లం శ్రీను, దున్న సుధాకర్, దాసరి శ్రీను, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీకమాసం పూజలు ప్రారంభం

– భక్తులతో పోటెత్తిన శివాలయాలు

**హుజూర్‌నగర్,నవంబర్14,మనంన్యూస్‌:** పట్టణంలోని శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక మాసం ప్రారంభం రోజున మంగళవారం భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాన్ని సందర్శించి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ మూర్తికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అర్చనలు, గణపతి పూజ, రుద్రాభిషేకాలు, హోమాలు, గోపూజలు వేదపండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి శివనామ స్మరణ, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో గోపూజను నిర్వహించారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దంపతులు ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఒ గుజ్జుల కొండారెడ్డి, ఆలయ కమిటీ చైర్మణ్ బెల్లంకొండ అమర్,



ధర్మకర్తలు శ్రీనివాస చారి, శీలం సైదులు, పెద్ది పుష్ప, బొప్పని రాము, అర్చకులు సుబ్రమణ్యశర్మ, రవిశర్మ, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

బూరుగడ్డలో.... మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీన సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో పవిత్ర కార్తీకమాసం రోజు మంగళవారం క్షేత్రపాలకుడు



ఆంజనేయస్వామికి లక్ష్మీకాంతరావు దంపతుల చే ఆకుపూజ సహిత పంచామృత అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పంచామతాలతో అభిషేకాలు, ప్రసాద నివేధన నిర్వహించి భక్తులకు నివేధించారు. ఈ కార్యక్రమలో ఆలయ ఈవో ఎంపీ. లక్ష్మణ్‌రావు, చైర్మన్ గండు సైదులు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార చార్యులు, మనోహర చార్యులు, అయ్యప్పస్వాములు యరగాని రామస్వామి, గుర్వయ్య, వెంకన్న, చందు, పవన్, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, యరగాని కిరణ్, యరగాని రమేష్, ఉపేందర్, గోపాలకష్ణ భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

– వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు



**హుజూర్‌నగర్,నవంబర్14, మనంన్యూస్‌:** హుజూర్‌నగర్ పట్టణంలోని పలు వార్డులలో, బూత్‌లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు, వార్డు ఇంఛార్జ్‌లు మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎన్నికల హామీలు 6గ్యారెంటీ పథకాలు



100శాతం అమలు చేస్తామన్నారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. 221వ బూత్‌లో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, 214బూత్‌లో అల్లం ప్రభాకర్‌రెడ్డి, 223బూత్‌లో ఎండీ. అజీజ్‌పాషా, 229బూత్‌లో కోలపూడి యోహాన్, ఎస్‌కే. మోయిన్, అజ్జు, చెక్కరాల లక్ష్మణ్, భాషా, నాగమణి, స్వాతి, వీరబాబు, నుర్జహాన్, 218బూత్‌లో బంటు సైదులు ఆధ్వర్యంలో రామకృ ష్ణ, దుగ్గి సైదులు, కాంతయ్య, వేముల నరేష్, 210బూత్‌లో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, యడ్ల విజయ్‌ల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్యనాయకులు తన్నీరు మల్లిఖార్జున్, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, సాముల శివారెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, ఎస్‌కే. ముస్తఫ, కుక్కడపు మహేష్, ఉద్దండు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**మునుగోడు నవంబర్ 14 (మనం న్యూస్):** మునుగోడు మండలంలోనీ రావిగూడెం గ్రామనికి నిరుపేద దళిత కుటుంబానికి చెందిన మాడుగుల వెంకన్న( 40) అనారోగ్యంతో మృతి చెందారు వారి మృతదేహానికి పూలమాలవేసి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి లిరూ.10,000/- ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, మునుగోడు మండల వైస్ ఎంపీపీ అనంత వీణ లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు జంగిలి నాగరాజు, జెట్టి గణేష్ ముదిరాజ్, బీసం విజయ్ కుమార్,బండారు మల్లేశం,సీనియర్ కాంగ్రెస్ నాయకులు టేకుమట్ల శ్రీరాములు, పగిళ్ల శ్రీరాములు,వార్డు సభ్యులు రెడ్డిమల్ల రామ్ శంకర్, మాల మహానాడు మండల అధ్యక్షులు చలిచీమల యాదగిరి, బొల్లు రామలింగ,జంగిలి శ్రీశైలం, కందుల రాంబాబు, రెడ్డిమల్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులని అసెంబ్లీకి పంపాలి

- జూలకంటి రంగన్న
హారతులు పట్టి స్వాగతం
పలుకుతున్న మహిళలు
- ఓట్లు అడుగుతున్న సిపిఎం పార్టీ
ఎమ్మెల్యే అభ్యర్థి రంగన్న






**వేములపల్లి నవంబర్ 14(మనం న్యూస్):** ప్రజా సమస్యలపై నిత్యం ప్రభుత్వాలను నిలదీసీ ప్రశ్నించే కమ్యూనిస్టు పార్టీలకు ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపాలని సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని శెట్టిపాలెం, మొల్కపట్నం, రావులపెంట, లక్ష్మీదేవి గూడెం, ఆమనగల్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో ధన బలంతో ఓట్లు కొనాలని చూసే బి ఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు చెప్పాల్సిన అవసరం ప్రతి ఓటర్ పై ఉందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసినట్లయితే మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడుతుందని పల్నాడు, ఆంధ్ర సంస్కృతులను ఈ ప్రాంత ప్రజలపై బలవంతంగా రుద్ది విద్వేషకర వాతావరణాన్ని నెలకొల్పే ప్రమాదం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ పార్టీ ప్రధాన అజెండా అని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న తనకు ఓటు వేసి గెలిపిస్తే అసెంబ్లీలో ముందు వరుసలో కూర్చుని మిర్యాలగూడ అభివృద్ధికి, నిరంతరం పోరాడుతానన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే ఉపాధి హామీ చట్టం వచ్చిందని, జిల్లాలో అనేక సాగునీటి ప్రాజెక్టులు వచ్చాయన్నారు. ఈ ఎన్నికల్లో సిపిఎం పార్టీకి ప్రజలు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటరును అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా కార్యదర్శి డి. వెంకట్, జిల్లా కార్యదర్శి డబ్బికారు మల్లేష్, సిఐటియు నాయకురాలు రమ, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని,నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, పాల్వాయి రామ్ రెడ్డి, రెమడాల పరశురాములు, ఐద్వా నాయకురాలు పోలేబోయిన వరలక్ష్మి, రెమడాల బిక్షం, పతాని శీను, రొండి శ్రీను,కందుల నాగిరెడ్డి, వడ్డగానే సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో బిజెపి ప్రచారం జోరు



- -బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చల్లమల్ల కృష్ణారెడ్డి
- -కోమటిరెడ్డి బ్రదర్స్ మతిస్థిమితం లేని వ్యక్తులు
- -ఉత్తమ్ కుమార్ రెడ్డికి బుద్ధి చెప్పాలి
- -అవినీతిపరుడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**మునుగోడు నవంబర్ 14 (మనం న్యూస్).** మునుగోడు మండలంలోని పలు గ్రామాలలో బిజెపి అభ్యర్థి చల్లమల్ల కృష్ణారెడ్డి మంగళవారం రోజున కొంపల్లి, కల్వకుంట్ల, చోల్లేడు, వాడ వాడ తిరుగుతూ ఇంటింటా ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా బిజెపి కార్యకర్తలు నాయకులు డప్పు సప్పులతో మహిళలు కోలాటాలతో, బోనాలతో, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నాకు కాంట్రాక్టులు వద్దు, పదవుల మీద వ్యామోహం లేదు, మునుగోడు ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలలోకి వచ్చా బీఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు రంగులు మార్చే ఊసరవెల్లులు. తెలంగాణ అభివృద్ధిని తుంగలో తొక్కారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారు. ఓట్ల కోసం కోట్లు ఖర్చు పెడుతున్నారు. కానీ అభివృద్ధి మాత్రం శూన్యం. నన్ను ఆశీర్వదిస్తే మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా ప్రతి కార్యకర్తకు కుటుంబానికి అండగా ఉంటా పలు గ్రామాల నుండి వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు చల్లమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో జాయిన్ అయ్యారు వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు వారికి మద్దతు పలికారు నరేంద్ర మోడీ ప్రజల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వస్తే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, మేక ప్రదీప్ రెడ్డి, సురిగీ నరసింహా గౌడ్ అశోక్, ఉండవల్లి శంకర్, వడ్డేపల్లి శంకర్, సంకు యాదగిరి, వడ్డేపల్లి దుర్గాప్రసాద్, పలు గ్రామాల ప్రజలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**మునుగోడు నవంబర్ 14(మనం న్యూస్):** మునుగోడు మండలంలోని రావీగూడెం గ్రామానికి చెందిన మాడుగుల వెంకన్న అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసు కున్న బీఆర్ఎస్ నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం 20000 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటీ స్వామి యాదవ్, ఉప సర్పంచ్ గుర్రం అంజయ్య, గ్రామశాఖ అధ్యక్షులు వరికుప్పల హనుమంతు, గుర్రం యాదయ్య,కొమ్ము మల్లేష్, వార్డ్ మెంబర్లు రెడ్డిమల్ల రాంశంకర్, ఉడత శ్రీశైలం, సంపంగి నరసింహ, మాడుగుల కృష్ణ, బొల్లు శ్రీను, బొల్లు రామలింగం, గుర్రం జానీ, ఎంపల్ల శంకర్, బొల్లు సునీలు, గుర్రం వెంకన్న, పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం



**వేములపల్లి నవంబర్ 14 ( మనం న్యూస్):** బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ భారత ప్రథమ ప్రధానిగా పనిచేసిన జవహర్లాల్ నెహ్రూ కు బాలలంటే చాలా ఇష్టమని, బాలలందరూ ఆయనను ముద్దుగా చాచా నెహ్రూ అని పిలిచేవారని అందుకే ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవం గా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గుడిపాటి కోటయ్య ఉపాధ్యాయులు జగన్మోహన్, వినోద్ కుమార్, అమరేందర్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీధర్ కుమార్, చైతన్య లత, సక్కుబాయి, సి ఆర్ పి నాగరాజు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**-కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఉప సర్పంచ్ రాజు**





**నకిరేకల్, నవంబర్ 14,(మనం న్యూస్):** నకిరేకల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగినపల్లి రాజు మరియు అనుచరులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, తెలంగాణ రాష్ట్ర శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశాన్ని మర్యాదపూర్వకంగా కలిసి,రానున్న ఎన్నికల్లో తమ గెలుపుకై అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ బిసి కార్పొరేషన్ చైర్మన్ పుజర్ల శంభయ్య,బచ్చుపల్లి గంగాధర్, యేసుపాదం, గాదగోని కొండయ్య, కొండా వెంకన్న,రవి, యాదగిరి, నర్సింహ్మా, సైదులు, లక్ష్మి నారాయణ, పాండు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి అండగా ఉంటా:డా.అంజి యాదవ్



అనంతగిరి నవంబర్14 (మనం న్యూస్) ఒక్క అవకాశం ఇవ్వండి అండగా ఉంటానాని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. అంజి యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా మంగళవారం అల్వాలపురం తమ్మర , లక్కవరం, శాంతినగర్, కృష్ణాపురం, చనుపల్లి, పాలవరం తండా, పాలవరం, రంగయ్య గూడెం, కొత్త గోల్ తండా ,పాత గోల్ తండా మీటియా తండా, వసంతాపురం, తెల్లబెల్లి, గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అవినీతి గురించి కాంగ్రెస్ పార్టీ యొక్క కుటుంబ పాలన వారసత్వం గురించి ప్రజలకు వివరిస్తూ ప్రతి గడపకు సింహ గుర్తును తీసుకెళ్తూ రానున్న ఎన్నికల్లో ఒక యువకుడిగా విద్యావంతుడిగా తనకు ఓటు వేసి గెలిపించాలని ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పోరాడుతున్న తాను ఎప్పటికీ ప్రజల కష్ట నష్టాల్లో తోడుగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో నలమాద హరీష్ ,తోట కమలాకర్, జానీ, కత్తి మాల వెంకన్న, సైదులు, నరేష్ , బాబు, నాగుల్ మీరా ,బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**మునుగోడు నవంబర్ 14 (మనం న్యూస్):** మునుగోడు మండలంలోని రావిగూడెం గ్రామానికి చెందిన యువకులు మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీలో మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో జాయిన్ అయ్యారు వారికి కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భీమనపల్లిసైదులు, వరికుప్పల వెంకన్న, గుర్రం యాదగిరి, శ్రీను, సురేష్, సురేందర్, ప్రసాద్, నాగరాజు, మోహన్, ఈశ్వర్, చందు, రాజు, వేణు, నవీన్, నరేందర్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



**కోదాడ,నవంబర్ మనం న్యూస్:** మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ మహిళలకు బొట్టు పెడుతూ వారికి మన తెలంగాణ రాష్ట్రానికి సోనీయమ్మ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ మహిళ కార్యకర్తలు,కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కుటుంబ సభ్యులు కోదాడ మండల పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి,గ్రామ సర్పంచ్ అలివేలు మంగమ్మ,ఓరుగంటి శ్రీనివాసరెడ్డి,ఇర్ల నరసింహారెడ్డి,తుమాటి నాగిరెడ్డి,మొహమ్మద్ రఫీ,మహమ్మద్,హసన్ అలీ,ఇర్ల నరోత్తం రెడ్డి,కె నాగరాజు,సిద్దు,గామయ్య,పులిరాజా,సోపంగు శ్రీను, సూరయ్య,పరిమి శ్రీను,భజన సైదులు,పుచ్చకాయల రవి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవ వేడుకలు



**నవంబర్ 14మనం న్యూస్:** స్థానిక లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో భారతదేశ మొదటి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం మరియు వివిధ రకాలైన ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ కందిమల్ల దామోదర్ మాట్లాడుతూ మన మొట్టమొదటి భారత ప్రధాని అయిన పండిట్ జవహర్లాల్ నెహ్రూ భారత దేశ నిర్మాణానికి అశేషమైన కృషి చేశారు అని వారిని కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెంకటరెడ్డి ఉపాధ్యాయులు వెంకట్, మహేష్ ,సైదయ్య, నరసింహారెడ్డి ,నాగరాజు, ఇంద్రారెడ్డి ,పరమేష్, అహ్మద్, సరిత ,క్రాంతి, జ్యోతి ,అనంతలక్ష్మి, మాధవి పాల్గొన్నారు.

## విద్యుత్ స్టార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం శీను కుటుంబానికి ఎంపీపీ ఆర్థిక సాయం



**త్రిపురారం నవంబర్ 14 మనం న్యూస్:** త్రిపురారం గ్రామనికి చెందిన పడిశల సైదులుకు సంబంధించిన గుడిసె దగ్ధం ఘటన తెలుసుకున్న మండలం కాంగ్రెస్ నాయకులు ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షులు అనుముల వెంకట్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీను ఘటన స్థలానికి వెళ్లి కుటుంబ సభ్యులను జరిగిన ఘటనను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు భారీగా పన్ను ఎగవేత..!

**- మిర్యాలగూడలో యదేచ్ఛగా టపాకాయల జీరో బిజినెస్..!**

**- దీపావళి ఒక్కరోజే రూ. 4 నుంచి రూ. 6 కోట్ల విక్రయాలు...!**

**- అరకొర పర్మిషన్స్ తోనే వ్యాపారం..!**

**- కన్నెత్తి చూడని కమర్షియల్ టాక్స్ అధికారులు..!**

**మిర్యాలగూడ నవంబర్ 14 (మనం న్యూస్):** మిర్యాలగూడ కేంద్రంగా కోట్ల విలువైన టపాకాయల విక్రయాలు బహిరంగంగా కస్టమర్లకు ఎటువంటి బిల్లులు ఇవ్వకుండానే సాగిస్తున్న ఆ వ్యాపారం వైపు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు కన్నెత్తి చూడటం లేదు. దీంతో ప్రభుత్వానికి రావలసిన కోట్ల ఆదాయానికి గండి పడుతోంది. వేలకోట్ల ఈ టపాకాయల వ్యాపారంలో కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లకే ఎక్కువ మొత్తంలో వాటాలు వెళ్తున్నట్లు ప్రచారం ఉంది. ఒక వ్యాపారి బిల్లులు ఇవ్వనప్పటికీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు నిమ్మకు నీరెత్తినట్లు ఆరోపణలకు బలాన్ని స్తోంది. మిర్యాలగూడకు చెందిన ఒక్కో వ్యాపారి రూ. 15 నుంచి రూ. 20, 30 లక్షలకు మించి టపాసుల స్టాక్ కొనుగోలు చేసి కేవలం రూ. 4 నుంచి రూ. 6 లక్షల సరుకులను లీగల్ గా విక్రయిస్తూ మిగిలిన టపాకాయలకు ఎటువంటి పన్నులు చెల్లించకుండా జీరో బిజినెస్ చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు వ్యాపారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు జీఎస్టీ (గూడ్స్ సర్వీస్ టాక్స్), ఎస్ ఎస్ టీ (సెంట్రల్ సర్వీస్ టాక్స్) లను పూర్తిస్థాయిలో చెల్లించని వ్యాపారుల



నుంచి కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు లక్షల్లో మామూళ్లను తీసుకుంటూ కోట్ల రూపాయల పన్నులను ఎగ్గొడుతున్న వ్యాపారులకు సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారు రూ. 60 నుంచి రూ. 70 కోట్ల విలువైన జీరో టపాకాయల బిజినెస్ జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈ మొత్తం బిజినెస్ పై వ్యాపారులు జీఎస్టీ, ఎస్ ఎస్ టీ టాక్స్ ఏ మేరకు చెల్లించారు, ఎంత చెల్లించాలన్నది మిర్యాలగూడ సహా ఇతర ప్రాంతాల్లో కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు లెక్కలు పరిశీలిస్తే టపాకాయల జీరో దందా వెలుగులోకి రానుంది.

**రూ. 4 కోట్ల కు పైగా బిజినెస్..నో బిల్స్..!**

ఫైర్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖలను మేనేజ్ చేసేందుకు మిర్యాలగూడ పట్టణ కేంద్రానికి చెందిన ఓ టపాకాయల హెూల్ సేల్ వ్యాపారి రంగంలోకి దిగి ఆయా శాఖల అధికారులకు వారి స్థాయిని బట్టి మామూళ్ల వ్యవహారం నడిపి అడ్డదారిలో టపాకాయల విక్రయాలకు పర్మిషన్లను ఇప్పించినట్లు తెలుస్తోంది.



పది నిమిషాల్లో రూ. 25 వేల బిజినెస్...నో బిల్స్..!

మిర్యాలగూడ పట్టణంలోని వాణి మహల్ సమీపంలో టపాకాయల విక్రయాల షాపులను ఏర్పాటు చేశారు. అయితే ఇక్కడ ఓ దుకాణదారు ఈ నెల 12వ తేదీ దీపావళి వేడుక పర్వ దినం రోజున 10 నిమిషాల వ్యవధిలో రూ.25 వేల విలువైన టపాకాయలను ఎటువంటి బిల్లులు లేకుండా విక్రయించడం గమనార్హం. మిర్యాలగూడ కేంద్రంగా ఈ దీపావళి పండుగ వేళ రూ.4 నుంచి రూ. 6 కోట్ల టపాకాయల విక్రయం సాగగా 85 శాతం బిజినెస్ జీరోలోనే జరిగిందన్నది బహిరంగ రహస్యం. అరకొర పర్మిషన్ల సూత్రదారి సదరు హెూల్ సేల్ వ్యాపారి ఒక్కరే రూ.50 నుంచి రూ.70 లక్షల విలువైన జీరో టపాకాయల బిజినెస్ చేసినట్లు సమాచారం. ప్రతి నెల లక్షల్లో వేతనాలను అందుకునే కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్లు ఇక నుంచైనా ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా నిర్వర్తించాలని అక్రమ మార్గంలో వ్యాపారులకు సహకరించి ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేయొద్దని పలువురు కోరుతున్నారు.

# దళితుల సమస్యలను పట్టించుకోని కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**- దళితులను ఎదగకుండా అడ్డుపడుతున్నడు**

**- కాంగ్రెస్ పార్టీ ఏస్సీ సెల్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్**

**నల్గొండ- నవంబర్ 14 (మనం న్యూస్):** దళితుల సమస్యలను కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టించుకోవడం లేదని, వారు ఎదగకుండా అడ్డుపడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆదిమల శంకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని జెడ్పి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్గొండ ఎస్ఎస్సి జిల్లా అధ్యక్షులు ఆదిమల్ల శంకర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కుటుంబ సభ్యుడిగా ఉంటూ, పార్టీకి ఎంతో కష్టపడి పనిచేయడం జరిగిందని, ప్రతి సమయంలో పార్టీకి ఎన్నో విధాలుగా పనిచేయడం జరిగిందని పార్టీ అభివృద్ధికి పార్టీ బలోపేతానికి, దళితులమైన సొంత డబ్బులతో కార్యకర్తలకు అండగా ఉంటూ వస్తున్నామని అన్నారు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ ఎమ్మెల్యేగా ఓడిపోయిన నాలుగున్నర సంవత్సరాలలో ఏ ఒక్కరోజు కూడా నల్గొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి అండగాలేరని, కార్యకర్తలకు కష్ట సమయాలలో ఫోన్ కూడా ఎత్తకుండా ఎన్నో ఇబ్బందులు పెట్టాడని మండిపడ్డారు. తాము కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పని చేస్తుంటే మాపై దుబ్బాక నరసింహ రెడ్డి కొండేటి మల్లయ్య వర్గాలంటూ పార్టీకి దూరం చేసే కుట్ర కోమటిరెడ్డి వెంకటరెడ్డి వారి అనుచరులు ప్రచారం చేయడం బాధాకరమని అన్నారు, తాను జనరల్ స్థానంలో 11వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసి 30 లక్షల రూపాయలు సొంత డబ్బులు ఖర్చు పెట్టుకోవడం జరిగిందని తాను ఆర్థికంగా నష్టపోయిన ఏ ఒక్కరోజు తనను పార్టీ కోమటిరెడ్డి పట్టించుకోలేదని అన్నారు, ప్రస్తుతం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న వెంకటరెడ్డి సోదరులు నియోజకవర్గాలలో నాయకులను ఎదగనీయకుండా గత 30



సంవత్సరాలుగా మండల పార్టీ అధ్యక్షులుగా ఒక్కరే కొనసాగడం వారి రాజకీయ ప్రక్రియని అన్నారు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నప్పటికీ ఒకరితో కూడా మాట్లాడకుండా ఏకపక్షంగా ఎన్నికలలోకి వెళ్లడం వారి అహంకారానికి నిదర్శనమని అన్నారు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి దళితులను కడుపులో పెట్టుకుంటానని చెప్పిన మాటలు డొల్ల మాటలు అని కొట్టిపడేశారు, మునుగోడు ఉప ఎన్నికలలో బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డికి ఓటు వేయమని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రచారం చేయడానికి ప్రత్యక్ష సాక్షి నని అన్నారు. పార్టీ ఫిరాయించిన వారికి మునుగోడు లో రాజగోపాల్ రెడ్డి ప్రాధాన్యత ఇవ్వడం పట్ల నిజమైన కాంగ్రెస్ వాదులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. రేపటినుండి అన్ని నియోజకవర్గాల వ్యాప్తంగా దళిత ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎస్సీ సెల్ నాయకులతో అభ్యర్థులు సమావేశం ఏర్పాటు చేయకపోతే, ఈనెల 18 నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో గడపగడపకు వెళ్లి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోదరులకు వ్యతిరేకంగా దళితులకు జరిగిన అన్యాయంపై ఓటర్లకు చెబుతామని హెచ్చరించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గోలి సైదులు మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో దళిత నాయకులపై కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేస్తున్న అరాచకాలు ఈనాటిది కావని గత కొన్ని సంవత్సరాలుగా ఏ ఒక్క దళితుని కూడా రాజకీయంగా ఎదగమని ఘనత కోమటిరెడ్డి వెంకటరెడ్డికి దక్కుతుందని, దళిత నాయకులను ఓటు బ్యాంకుగా వాడుకొని రాజకీయంగా పబ్బం గడుపుతూ ఏ ఒక్క దళితునికి అండగా లేని కోమటిరెడ్డి సోదరులకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఓటర్లకు చెబుతామని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూలి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన కార్యకర్తలకు నాయకులకు కోమటిరెడ్డి చేస్తున్న అన్యాయాన్నీ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు, బీసీ నాయకులను తమ రాజకీయ లబ్ధి కోసం వాడుకొని ఆర్థికంగా నష్టపరిచి బికారులను చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఏ ఒక్క రోజు బిసి వర్గాల కోసం పోరాటం చేసిన ఘనత లేదని అన్నారు, నల్లగొండ అసెంబ్లీ బీసీలకు కేటాయిస్తానని మాట ఇచ్చిన కోమటిరెడ్డి ఎందుకు వెనక్కి తగ్గి తానే పోటీలో ఉన్నారని ప్రశ్నించారు, అబద్ధపు ప్రకటనలతో బీసీలను ఓట్ల కోసం బీసీలకు టికెట్ ఇస్తానని మోసం చేసిన కోమటిరెడ్డి కి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు.కాంగ్రెస్ నాయకులు మాదిగ యూత్ జెఏసి జిల్లా అధ్యక్షులు దున్న ఏడుకొండలు మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోదరుల రాజకీయ ఆగడాలకు అంతులేకుండా పోయిందని, ఎస్సీ నియోజకవర్గాల పై తమ ఆధిపత్యం ఏంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలుగా అవకాశం ఇస్తామని ఎంతోమందిని ప్రోత్సహిస్తూ కోట్ల రూపాయలు ఖర్చు పెట్టించి ,నేడు డబ్బులకు అమ్ముడుపోయి వేరే వాళ్లకు టికెట్లు అమ్ముకుంటున్నారని అన్నారు, కొండేటి మల్లయ్య, సుంకర మల్లేష్ గౌడ్, వంటి ఎంతోమంది ఎస్సీ బీసీ వర్గాల నాయకులను రాజకీయంగా ఎదగకుండా అడ్డుపడ్డారని మండిపడ్డారు. మాదిగ యూత్ జెసి ఆధ్వర్యంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఊడగొట్టేందుకు ప్రతియతన ప్రచారం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కత్తుల శివరాజు, కత్తుల గోవర్ధన్, చింత లక్ష్మయ్య, దున్న, బోయ అనిల్, కత్తుల రాజు, ఎద్దు నగేష్ ,లక్ష్మణ్, కొండేటి చింటూ, రాంబాబు, కాసర్ల శివ శంకర్ తదితరులు ఉన్నారు.

# జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం

**– హాజరైన జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి దీప్తి**



**నల్గొండ- నవంబర్ 14( మనం ప్రతినిధి)** బాలల దినోత్సవ సందర్భంగా నల్గొండ మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దీప్తి మాట్లాడుతూ విద్య, పోషకాహారం మరియు సురక్షితమైన వాతావరణంపై దృష్టి సారిస్తూ పిల్లల అమాయకత్వం మరియు సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఈ రోజు ఒక రిమైండర్‌గా పనిచేస్తుంది అని ఇది పేదరికం మరియు బాల కార్మికులు వంటి ప్రపంచ సవాళ్ల గురించి అవగాహన పెంచుతుంది అని విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నల్గొండ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బాలల దినోత్సవ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో వ్యాస రచన , డ్రాయింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 24 ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి శ్రీమతి దీప్తి గారు బహుమతులను , ప్రశంసా పత్రాలను అందజేశారు. బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు బహుమతులకు సహకారం అందించిన శ్రీహిత స్వచ్ఛంద సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీహిత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సృజన గారు, పర్యావరణ ప్రేమికులు శ్రీ మిట్టపల్లి సురేష్ గుప్తా గారు , రాజేష్ గారు, సేవా భారతి నిర్వాహకులు , నల్గొండ డీవీకే రోడ్ బాయ్స్ హై స్కూల్ హెచ్.ఎం సోమయ్య గారు , గణేష్ ,నల్గొండ మండలం లోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటరీ భీమనపల్లి శ్రీకాంత్, పాల్గొన్నారు.

# పైళ్ల శేఖర్ రెడ్డి కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించండి

**– బిఆర్ఎస్ పార్టీ రాష్ట నాయకులు చింతల**



**భువనగిరి, నవంబర్ (14 మనం న్యూస్):** భువనగిరి మండలం అనంతారం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో 100 మంది మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి భువనగిరి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేశారని, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు పైల శేఖర్ రెడ్డి అని అన్నారు. ఈ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు భువనగిరి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా గెలుపొందిన పైళ్ల శేఖర్ రెడ్డి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల అధ్యక్షుడు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకేష్, సర్పంచ్ చిందం మల్లికార్జున్, గోదా శ్రీనివాస్ గౌడ్, కేశపట్నం రమేష్, అనంతారం గ్రామం బీఆర్ఎస్ యువ నాయకులు వల్లపు విజయ్, దండబోయిన బాలరాజు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. గ్రామ అధ్యక్షులు బొట్టు మల్లేష్, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డికి రక్తంతో తిలకం దిద్ది స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మహిళా అధ్యక్షురాలు కళ్లెం సుజాత, టిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయిన వాళ్ళు సింగిరెడ్డి సుధా మోహన్ రెడ్డి, దేవరాజు శ్రీకాంత్ రాజు, వళ్ళబోజు బ్రహ్మాచారీ, కందాడి సంతోష్ రెడ్డి, చుక్కల నరేష్, కట్కూరి సాయి రామ్, సోమన మహేష్, గుర్రం నవీన్ రెడ్డి, తమాల కిరణ్, ఏలుక నవీన్, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# బీసీవై పార్టీలో భారీ చేరికలు



**కోదాడ,నవంబర్ 14మనం న్యూస్:** మండల పరిధిలోని కోమరబండ,ఆకుపాముల,దొరకుంట గ్రామాలలో భారీ చేరికలు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ నియోజకవర్గ బీసీవై ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అబ్దుల్ మాలిక్ పాల్గొని పార్టీ కండువకప్పి పలువురిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత చైతన్య యువజన పార్టీలో రోజు రోజుకీ భారీగా చేరికలు పెరుగుతున్నాయని అన్నారు. భారత చైతన్య యువజన పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే విద్య,వైద్యం ఉచితంగా అందిస్తామని అన్నారు రైతులకు వ్యవసాయ పరికరాలను ఉచితంగా అందించి వారు పండించిన వడ్లకు గిట్టుబాటు ధర కల్పిస్తామని అన్నారు. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్న వారికి అండగా అందుబాటులోఉంటామని అన్నారు. నియోజకవర్గ ప్రజలు చెరుకు రైతు గుర్తు పై ఓటు వేసి భారత చైతన్య యువజన పార్టీ కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అబ్దుల్ మాలిక్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. పార్టీలో జాయిన్ అయిన వారు,షేక్ నాగుల్ మీరా,షేక్ అమీద్, షేక్ పాషి,షేక్ జానీ తదితరులు పార్టీలో జాయిన్ అయ్యారు.

# మోటకొండూరు మండలానికి గొంగిడి సునీత చేసిన అభివృద్ధి ఏంటి?

**– కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య**





**యాదగిరిగుట్ట , నవంబర్ 14 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిలో వెనకబడిందని మోటకొండూర్ మండలానికి గొంగిడి సునీత ఏం చేసిందో చెప్పాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మోటకొండూరు మండలంలో అలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రచారం కొనసాగింది. మండలంలోని తేర్యాల, చామాపూర్, కొండాపురం, కదిరేని గూడెం, నాంచారిపేటకాటేపల్లి, ముత్తిరెడ్డి గూడెం, చాడ,సికిందర్ నగర్,లో బీర్ల ఐలయ్య పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన బీర్ల ఐలయ్యకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున్న ఘన స్వాగతం పలికారు. బీర్ల ఐలయ్య ప్రచారంలో టీడీపీ,సిపిఐ,నాయకులు పాల్గొన్నారు. పలు గ్రామాల్లో టిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ఉద్యోగం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు,500 కే గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని, రైతు భరోసా,పథకం కింద రైతులకు కౌలు రైతులకు ఎకరానికి 15000 రూపాయలు, వ్యవసాయ కూలీలకు వరి పంటకు 500 బోనస్,ఇస్తామని. గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు,యువ వికాసం,చేయుత,పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేస్తామని, మండలం లోని కొండాపురం గ్రామాన్ని ఆత్మకూరు మండలంలో కలుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఘనంగా నెహ్రూ జయంతి



**చిట్యాల, నవంబర్** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో మంగళవారం రోజున భారత మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది నెహ్రూ జయంతిని బాలల దినోత్సవం గా కూడా జరుపుకోవడానికి గల కారణాలను చిన్నారులకు వివరించడం జరిగింది విద్యార్థులందరికీ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడలను నిర్వహించారు. అలాగే మిఠాయిలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గడ్డం విశ్వనాథ్ ప్రిన్సిపల్ పెద్ది నరేందర్ అధ్యాపక బృందం నమ్ముల ఆనంద్ కుమార్, బత్తుల కన్నయ్య, పెద్ది పద్మ, షమీం ఉన్నిసా బేగం, యాకారి యాదయ్య, ఎస్ జ్యోతి, వి సుధారాణి, జుబేదా, స్వాతి, ధనలక్ష్మి, రమాదేవి, మౌనిక, ప్రసన్న, ఆసియా, ఎస్ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# కుంభం శ్రీరామ్ రెడ్డికి హెూలీ బైబిల్ ని బహూకరించిన స్టాన్లీ



**భువనగిరి, నవంబర్ 14 (మనం న్యూస్) :**కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంఎల్ ఏ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ కుంభం అనిల్ కుమారుడు శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తారకరామనగర్, బంజారాహిల్స్ లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి స్టాన్లీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలవాలని కోరుతూ హెూలీ బైబిల్ ను కుంభం శ్రీరామ్ రెడ్డి కి బహుకరించారు. ఈ కార్యక్రమలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి మహేందర్, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, జానీ, నరాల జహంగీర్, కోళ్ల జహంగీర్, జిమ్మె జహంగీర్, పొన్నాల హరికృష్ణ, బొమ్మ శ్రీనివాస్, బుషపాక రాజు, ఉడుత సిద్దులు, ఏశాల రాజు, కన్నా, బొమ్మ శ్రీనివాస్, నాగరాజు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**చిట్యాల, నవంబర్ 14(మనం న్యూస్):** సూర్యాపేట జిల్లా ఆత్మకూరు.(ఎస్ ) మండలం, కృష్ణ సముద్రం గ్రామం, తాలూకా తుమ్మల పెన్ పహాడ్ కు చెందిన మృతుడు సల్లగుండ్ల సైదులు తండ్రి పిచ్చయ్య వయసు: 33 సంవత్సరంలు, అతడు సోమవారం తేదీ 13.11.2023 న హైదరాబాదు నుండి టి ఎస్ 07ఎఫ్ ఎల్ 6110 నెంబర్ గల బజాజ్ పల్సర్ బైక్ పై తన స్వగ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యలో చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులో ఎన్ హెచ్ -65 పై వచ్చేసరికి సమయం సుమారు గా 7:50 నిమిషాలకు రోడ్డుపై టి ఎస్ 12యు డి 3376 నెంబర్ గల పాల ట్యాంకర్ డ్రైవర్ తన లారీని ఎన్ హెచ్ -65 రోడ్డుపై ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా రోడ్డుపై ఆపి ఉంచడం వలన మృతుడు అట్టి లారీని వెనుక నుండి ఢీకొట్టడం వలన తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే చనిపోయినాడు అని ఫిర్యాది భార్య సల్లగుండ్ల నిర్మల దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేశామని చిట్యాల ఎస్.ఐ ఇరుగు రవి తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరి జై వీరారెడ్డి ప్రచారం



**త్రిపురారం నవంబర్ 14 మనం న్యూస్:** త్రిపురారం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరి జై వీరారెడ్డి ప్రచారం లో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన ప్రజలందరికీ అందించడమే లక్ష్యం – జయవీర్ కుందూరు త్రిపురారం మండలం గంటారావు క్యాంపు, రాగడప,పలుగు తండా, లచ్చ తండా, కాపువారిగూడెం, కుంకుడుచెట్టు తండా,మీట్యాతండ, గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించిన నాగార్జున సాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గౌరవ శ్రీ జయవీర్ కుందూరు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో మహిళలు, యువకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఉన్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని, మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో పలువురి చేరిక..!



**మిర్యాలగూడ నవంబర్ 14 (మనం న్యూస్):** మిర్యాలగూడ కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్ లో చేరారు. మండలంలోని అవంతీపురం, ముల్కల కాల్వ పట్టణంలోని సుందర్ నగర్, హౌసింగ్ బోర్డ్ ఇతర కాలనీలకు చెందిన యువత కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని లక్ష్మారెడ్డి కోరారు.

## మాస్టర్ మైండ్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం



**నల్గొండ -నవంబర్ 14 (మనం న్యూస్)** నల్లగొండ పట్టణంలో గల ది మాస్టర్ మైండ్ స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ గారి చిత్రపటాన్ని పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుండెబోయిన జానయ్య యాదవ్ మాట్లాడుతూ పాల బుగ్గల నవ్వులు అపురూపమైన క్షణాలు మరుపురాని జ్ఞాపకాలు బాల్యం.బాల్య జీవితం ఒక వరం నేటి బాలలే రేపటి పౌరులు నేటి బాలలే రేపటి జాతికి సిరిసంపదలు విసిరివియని కుసుమం బాల్య జీవితం అని అన్నారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ సనుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తుకు పునాది రాయి వంటి వారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణఘర్ ,నవీన్, రమా ,కావ్య ,రుచిత, నిర్మల ,సువర్ణ, అనుపమ మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు అదే విధంగా బాలల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ఆటపాటల, ఉపన్యాస, వ్యాసరచన పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో బాలల జీవితంపై వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎన్నికల పరిశీకులు ఆర్ కర్నాన్



**త్రిపురారం నవంబర్14మనం న్యూస్:** త్రిపురారం మండల కేంద్రంలో మండలం చెన్నైపాలెం,అంజనపల్లి,లచ్య తండా గ్రామంలో పోలింగ్ కేంద్రం పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు ఆర్ కర్నాన్ నాగార్జునసాగర్ ఎన్నికల అధికారి అడిషనల్ కలెక్టర్ జె శ్రీనివాసరావు త్రిపురారం తాసిల్దార్ గాజుల ప్రమీల, ఆర్ఐ సైదులు జూనియర్ అసిస్టెంట్ శంకర్, బిఎల్వోలు పాల్గొన్నారు.

## పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



చిట్యాల మండలం వేబాయి గ్రామం నుండి బిజెపి గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులు సిద్ధగాని అశోక్ గౌడ్ నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నకిరేకల్ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపు కొరకు మంగళవారం తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో అశోక్ బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. వీరితోపాటు బిజెపి సీనియర్ నాయకులు నరసింహ, వెంకన్న, లింగస్వామి మరికొందరు చేరినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి గౌడ్, తెలంగాణ ఉద్యమ నాయకులు జన్నపాల శ్రీను, యూత్ నాయకులు పాకాల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీ కార్యాచరణతో ఎన్నికల విధులు నిర్వహించాలి




**భువనగిరి, నవంబర్ 14 (మనం న్యూస్):** పకడ్బందీ కార్యాచరణతో ఎన్నికల విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే నోడల్ అధికారులకు సూచించారు. మంగళవారం నాడు ఆయన కాన్ఫరెన్స్ హాలులో వివిధ విభాగాలకు చెందిన ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల పనులను సమీక్షిస్తూ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో పాటు అత్యవసర విభాగలకు చెందిన వారికి 12-డి ఫామ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాట్లు చేయాలని, ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు వెళ్లవలసిన స్టేషనరీ, ఎన్నికల సామాగ్రి, ఓటింగ్ కంపార్ట్మెంట్స్ క్రమపద్ధతిలో పంపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు కోసం కావలసిన కండిషన్ లో ఉన్న బస్సులు, వాహనాలు, సిబ్బందితో సహా రిటర్నింగ్ అధికారులు, సెక్టార్ ఆఫీసర్లు, ఆర్టిటిసి, ఆర్.టి.ఏ. అధికారుల సమన్వయంతో పూర్తి చేసుకోవాలని, దూరం దగ్గర రూట్ల ప్రకారం ఏర్పాటు చేసుకోవాలని, డీజిల్ సమకూర్చాలని, వాటికి జిపిఎస్ సిస్టమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ కేంద్రాలలో మరొకసారి అన్ని వసతులను తిరిగి పరిశీలించుకోవాలని, ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని, పోలింగ్ రోజు త్రాగునీరు, కుర్చీలు, టెంట్లు, బ్యారికేండింగ్ తప్పని సరి ఉండాలని తెలిపారు. ఓటు వేసేందుకు వచ్చే దివ్యాంగులకు స్వచ్ఛంద సహాయకులను, వీల్ చైర్లు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఓటు విలువ తెలియచేస్తూ ఓటరు చైతన్యంపై స్వీప్ ప్రచార కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలని సూచించారు. మహిళలు, దివ్యాంగులు, యువత కోసం మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓటరు స్లిప్స్ పంపిణీ కోసం సెక్టార్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారులు, బూత్ లెవల్ అధికారుల సమన్వయంతో వంద శాతం ఓటరు స్లిప్స్ సకాలంలో పంపిణీ చేయాలని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుకు టీములు పూర్తి అప్రమత్తతో విధులు నిర్వహించాలని, మీడియలో అభ్యంతకర వార్తలను పరిశీలించాలని, ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్, సోషల్ మీడియాపై పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అధికారులు తమకు నిర్దేశించిన ఎన్నికల పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తూ ప్రశాంతంగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు తోడ్పడాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి..!



**మిర్యాలగూడ నవంబర్ 14 (మనం న్యూస్):**తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమంతో పాటు మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడుతున్న బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. మంగళవారం దామరచర్ల మండలంలోని రాళ్లవాగు తండా, పర్తు నాయక్ తండా తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అభివృద్ధి కొనసాగింపు ను బీఆర్ఎస్ కు హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. అదే విధంగా ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ కొండ్రపోల్, రాళ్ల వాగు తండా లో పర్యటించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన భాస్కర రావుకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమములో ఉమ్మడి జిల్లా డి సి ఎం ఎస్ చైర్మన్ దుర్గంపుడి నారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భైరం గోపి, తదితరులున్నారు.

## భవితా సెంటర్లో ఘనంగా బాలల దినోత్సవం



**చిట్యాల, నవంబర్ 14(మనం న్యూస్ ):** నల్గొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల భవిత సెంటర్లో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని గ్రీన్ గ్రోవ్ స్కూల్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో దివ్యాంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు బాలల దినోత్సవం ఎందుకు జరుపుకుంటున్నాము తెలియజేసి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు. వాళ్ళ మానసిక స్థితిని బట్టి ఎలాంటి విద్యను అందిస్తున్నారు ఏ విధంగా వారిని అభివృద్ధి చెందించాలో విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేకంగా ప్రయోగాత్మకంగా వివరించారు అనంతరం గ్రీన్ గ్రోవ్ పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి దివ్యాంగ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసి ప్రత్యేక అవసరాల గల పిల్లలకు అవసరమయ్యే వస్తువులను పంపిణీ చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీత, చిట్యాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి స్లివమ్మ ,బాదం బిక్షపతి, విజయలక్ష్మి, గ్రీన్ గ్రోవ్ ఉపాధ్యాయులు అనిత , ఎం డి నేహా, గంగపురం రాము , కూనురు మధు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ప్రతి ఓటర్‌కు ఓటర్ స్లిప్ అందేలా చర్యలు తీసుకోవాలి



**భువనగిరి, నవంబర్ 14 (మనం న్యూస్):** ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్ అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ సూచించారు. మంగళవారం నాడు ఆయన రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ, ఓటరు స్లిప్పుల పంపిణీపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని, దీనికి అవసరమైన మేర యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని, కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతను వెబ్ క్యాస్టింగ్ కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఓటరు స్లిప్పులు అందలేదని గతంలో అనేక ఫిర్యాదులు ఉన్నాయని, వీటి నివారణ కోసం ఎన్నికల కమిషన్ ముందస్తుగా ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిందని, పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు స్లిప్పుల పంపిణీ పకడ్బందిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ అంశంలో ఫిర్యాదులు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఓటరు స్లిప్పుల పంపిణీపై ప్రతి రోజూ నివేదికలు సమర్పించాలని, ప్రతి ఒక్క ఓటరుకు తప్పనిసరిగా ఓటరు స్లిప్పు అందేలా చర్యలు ఉండాలని అన్నారు. ఓటరు జాబితాపై వచ్చిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యల వివరాల రిజిస్టర్లు కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సి- విజల్ యాప్ పై అవగాహన కల్పించాలని, సి-విజల్ యాప్ ను విస్తృతంగా వినియోగించడం వల్ల పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అరికట్టేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:ఉత్తమ్ పద్మావతి



**అనంతగిరి,నవంబర్ 14 మనం న్యూస్:**సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో అధిక సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి అన్నారు. మంగళవారం అనంతగిరి మండల పరిధిలోని క్రిష్టాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో పరిపాలించిన నాయకులు అభివృద్ధి చేసింది ఏమీ లేదని గతంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి,నేను చేసిన అభివృద్ధి కార్యక్రమాలే నేటి వరకు కనిపిస్తున్నాయని అన్నారు. ఈ నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో చేయి గుర్తుకు ఓటేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల పార్టీ [illegible] శాఖ,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపాలి...

# రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే...

**– అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు... ఎన్నికల ప్రచార సభలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**వలిగొండ, నవంబర్ 14 (మనం న్యూస్):** వచ్చే ఎన్నికల్లో అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపాలని అదేవిధంగా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం వలిగొండ మండలంలోని లోతుకుంట గొల్లపల్లి, దాసిరెడ్డి గూడెం, రెడ్ల రేపాక, కంచనపల్లి, పైల్వాన్ పురం, మాధవ నగర్ గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని ఇక ఆ పార్టీని ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని, ఈ ఎన్నికలు వారికి చివరివని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని ఇక ఆయనకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు వచ్చాయని అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని కేవలం కెసిఆర్ కుటుంబమే బాగుపడిందని ఆయన అన్నారు. ప్రజల ఆకాంక్ష నెరవేరాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాల్సిందేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 3న అధికారంలోకి వస్తుందని అదే రోజు ఆరు గ్యారెంటీ పథకాలపై తొలి సంతకం చేయడం జరుగుతుందని అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో నీళ్లు, నిధులు, నియామకాలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవినీతి అక్రమాలు పెరిగిపోయాయని ఆయన అన్నారు. అదేవిధంగా భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే ఇప్పటివరకు ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. ఏ ఒక్క రోజు కూడా ప్రజా సమస్యలను పట్టించుకోని ఎమ్మెల్యే శేఖర్ రెడ్డికి ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట కస్తూరిబా గాంధీ ఆదర్శ పాఠశాలలకు వెళ్లేందుకు విద్యార్థులకు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నప్పటికీ ఏ ఒక్క రోజు కూడా పట్టించుకున్న దాఖలాలు లేవని ఆయన అన్నారు. రోడ్డు వేయించని చేతకాని ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి అని ఆయన అన్నారు. అదేవిధంగా వలిగొండ మండలంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించే దిశగా శేఖర్ రెడ్డి ఏ రోజు కూడా చర్యలు తీసుకోలేని ఆయన అన్నారు నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించిన శేఖర్ రెడ్డికి ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఈ ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని అనిల్ కుమార్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, వలిగొండ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, లోతుకుంట సర్పంచ్ రాచకొండ బచ్చయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు సంక బుడ్డి శ్రీను, నాయకులు దైవాదినం, తుమ్మల యుగంధర్ రెడ్డి, బత్తిని లింగయ్య, గంగాపురం సతీష్, కాసుల వెంకన్న, పలుసం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపు రాష్ట్రానికి మలుపు

**– పడాల శ్రీనివాసును గెలిపిద్దాం ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం**



**యాదగిరిగుట్ట, నవంబర్ 14 (మనం న్యూస్)** భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే అభివృద్ధి చెరవేగంగా జరుగుతుందని ఆలేరు నియోజకవర్గంలో పడాల శ్రీనివాస్ గెలుపు అభివృద్ధికి మలుపు అని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్ అన్నారు యాదగిరి గుట్టలో బిజెపి ప్రచారంలో భాగంగా బిజెపి అభ్యర్థి పడాల శ్రీనివాస్ బిజెపి పార్టీకి ఓటు వేయాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అభ్యర్థులను ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు విద్య వైద్యం ఉచితంగా అందిస్తాము.ప్రతి వ్యక్తికి జీవిత భీమా అయుష్మాన్ భారత్ క్రింద పది లక్షల వైద్యం అందిస్తాము. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి వివిధ పార్టీలు దళితులను గిరిజనులను మోసం చేస్తూనే ఉన్నాయి. బిజెపి SC వర్గీకరణ చేసి అనగారిన వర్గాలను ఆదుకుంటు ంది. రాష్ట్రంలో 130 కులాలు ఉన్న బీసీలకు ఇప్పటివరకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఇవ్వలేదు. బిజెపి అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామన్న ఘనత బిజెపిది. బీసీల అభ్యున్నతి కోసం విశ్వకర్మ పథకం పెట్టింది. బీసీబంధు బీసీలను మోసం చేసిన ఘనత కెసిఆర్ ది. సర్కారు బడులను నాశనం చేయడమే కాకుండా పురుగుల అన్నం పెట్టి వారి జీవితాల తో ఆడుకుంటుంది ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటీలు అని చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారు. భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి పడాల శ్రీనివాస్ గారిని ఆశీర్వదించాలన్నారు. గుట్ట పట్టణంలో వివిధ వార్డులలో ప్రచారం చేడం జరగింది. ఈ కార్యక్రమంలో జిల్లకార్యవర్గ సభ్యులు రంగ సత్యం, కిసాన్ మోర్చా కార్యదర్శి తాళ్ళ భాస్కరరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి బెళిదే అశోక్ ,మహిళా మోర్చా నాయకుల తాళ్ళ ఉమ,రంగ రేఖ బీజే వైఎం అద్యక్షులు నంగునురి భాను , బూత్ అద్యక్షులు దొమ్మాట ప్రభాకర్ ,జంపాల శ్రీనివాస్, కర్రీ లక్ష్మయ్యా, శివరాత్రి శ్రీశైలం కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కథలే విద్యార్థుల జీవితాన్ని తీర్చిదిద్దుతాయి



**చండూరు ,నవంబర్ 14 (మనం న్యూస్):** కథలు విద్యార్థులలో విలువలను పెంపొందింప చేయడమే కాకుండా వారి జీవితాలను తీర్చి దిద్దుతాయని ప్రధానోపాధ్యాయులు ఎడ్ల బిక్షం అన్నారు. మంగళవారం చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాల సాహితీ వేత్త ఆంగ్ల ఉపాధ్యాయుడు బుచ్చిరెడ్డి రాసిన " బంతిపూలు " బాలల కథలను పిల్లలచే ఆవిష్కరింపజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండే ఇటువంటి కథలను చదవడం వల్ల విద్యార్థులలో క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. రచయిత బుచ్చిరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి ప్రవర్తన కలిగిన పౌరులుగా ఎదిగేందుకు కథలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ప్రతిరోజు గ్రంథాలయం పీరియడ్ లో విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని కోరారు. బంతి పూల కథలను ఆవిష్కరించిన విద్యార్థులు మాట్లాడుతూ మా చేతుల మీదుగా ఆవిష్కరించడం జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేమని తెలియజేశారు. పుస్తకంలోని కథలను తెలుగు ఉపాధ్యాయురాలు జి. అలివేలు సమీక్ష చేస్తూ బుచ్చిరెడ్డి సార్ రాసిన బంతిపూల కథలు చాలా బాగున్నాయని ప్రతి కథకు ఆకర్షనీయమైన బొమ్మలు ఉన్నాయని పేర్కొంది. బడిలో బలగం, అమ్మ కోసం, నక్క మోసం, తన్నులు తిన్న పులి, గురువు పరీక్ష వంటి మొత్తం 21 కథలు ఉన్నాయని తెలిపింది. ఈ కార్యక్రమంలో మమత, వాసంతి, సైదులు, వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి, నరసింహారావు నాగ శ్రీ ,విజయలక్ష్మి, భార్గవి,సోఫియా, సరిత, యాదయ్య, లియాకత్ అలీ, సుధాకర్ రెడ్డి, సునీత, శైలజ, రేణుక, డాన్స్ మాస్టర్ స్వామి తదితర ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన దూదిమెట్ల శివ యాదవ్



**చిట్యాల, నవంబర్ 14(మనం న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు, చిట్యాల పట్టణానికి చెందిన ఓయూ జేఏసీ నాయకుడు దూదిమెట్ల శివ యాదవ్ మంగళవారం చిట్యాల పట్టణా నికి విచ్చేసిన రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ ను కలిసి స్వాగతం పలికారు. చిట్యాల పట్టణంలో జరిగిన ర్యాలీలోను, మంత్రి రోడ్ షో లోను ఆయన పాల్గొన్నారు.

## చండూర్‌లోని సన్ షైన్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



**చండూరు– నవంబర్ 14( మనం న్యూస్):** సన్ షైన్ పాఠశాలలో చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని నెహ్రూ గారి చిత్ర పటానికి పూల మాలతో నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కోడి వెంకన్న గారు మాట్లాడుతూ నెహ్రూ గారు బాలల కోసం తన అమూల్యమైన సమయాన్ని కేటాయించే వారని అదేవిధంగా ప్రస్తుత పరిస్థితుల్లో తల్లిదండ్రులు వారి పిల్లలతో కొంత సమయాన్ని గడపాలని, విద్యార్థినీ విద్యార్థులు సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించి తల్లిదండ్రులతో కలిసి ఆనందంగా ఉండాలని అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు స్వాతంత్ర సమరయోదుల, భరత మాతా, సైనిక వేషధారనలతో మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపల్ రవికాంత్, లతీఫ్ పాషా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మొలక చర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



**అడవిదేవులపల్లి నవంబర్ 14( మనం న్యూస్)** మండల పరిధిలోని మొలక చర్ల గ్రామపంచాయతీలోని స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు.బాలల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసినారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్ నాయక్ మాట్లాడుతూ భారతదేశం యొక్క మొట్ట మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవం అని పిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమ ంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం గోపి రమాదేవి విజయలక్ష్మి లక్ష్మీ ప్రసన్న సునీత వీరేష్ కృష్ణయ్య ఏసు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు



**వలిగొండ, నవంబర్ 14 (మనం న్యూస్):** మండలంలోని వర్కట్ పల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బంగారి మహేష్ కుమార్, గుండు శీను, మీసాల సైదులు, మీసాల గణేష్, బంగారి వెంకటేష్, బంగారి ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండు స్వామి, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు మీసాల స్వామి, గ్రామ సర్పంచ్ మీసాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి



**చిట్యాల, నవంబర్ 14(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డులో నకరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కొరకు చేయి గుర్తుపై ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేసిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి. ఈ కార్యక్రమంలో జంపాల వెంకన్న , రాధారపు వెంకన్న, పోషబోయిన నరసింహ, రావుల దామోదర్, జిట్ట రమేష్, రావుల మల్లారెడ్డి, రావుల రాంరెడ్డి , రావుల భాస్కర్ రెడ్డి, బొంబాయి మల్లారెడ్డి, ఎస్కే షరీఫ్, కర్రె మల్లయ్య, వడ్డగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి..!



**మిర్యాలగూడ నవంబర్ 14 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమంతో పాటు మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడుతున్న బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. మంగళవారం దామరచర్ల మండలంలోని రాళ్లవాగు తండా, పర్తూ నాయక్ తండా తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అభివృద్ధి కొనసాగింపు ను బీఆర్ఎస్ కు హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. అదే విధంగా ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ కొండ్రపోల్, రాళ్ల వాగు తండా లో పర్యటించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన భాస్కర రావుకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమములో ఉమ్మడి జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ దుర్గంపుడి నారాయణరెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ భైరం గోపి, తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు



**భువనగిరి, నవంబర్ 14 (మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలోని భువనగిరి మండలంలో మంగళవారం బస్వాపూర్, ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లి, వడాయ్ గూడెం, కునూర్, చందుపట్ల, చీమలకొండూరు, ముస్త్యాల పల్లి, వీరవెల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైల శేఖర్‌రెడ్డి పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏ గ్రామంకి వెళ్లినా జనం పైళ్ల శేఖర్ రెడ్డికి బ్రహ్మరథం పడుతూ మహిళలు మంగళహారతులతో నీరాజనాలు ఇచ్చారు. మళ్ళీ పైళ్ల శేఖర్ రెడ్డియే ఎమ్మెల్యే అని ముక్త కంఠం తో నినాదించారు. రైతులకు 24 గంటలు కరెంటు, రైతుబంధు, రైతు భీమాఇస్తూ రైతులను అందుకుంటున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని, రైతుల పట్ల చిత్త శుద్ధి లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, 24 గంటలు వద్దు 3 గంటల కరెంటు ఇస్తే చాలు అన్న పార్టీకి ఈ ఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతు అవ్వాలని, అందుకు 30వ తేదిన జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లువేసి మళ్ళీ మూడవ సారి ముఖ్యమంత్రిగా కేసిఆర్‌ని చూడాలని బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. తనను మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, ఎంపీపీ నరాల నిర్మల, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, యషీల్ గౌడ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలు నాయక్

**చింతపల్లి నవంబర్ 14 (మనం న్యూస్):** రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సమిష్టిగా కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించి అవకాశం ఇస్తే దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని వెంకటేశ్వరనగర్, గోడకొండ్ల పోలేపల్లి రాంనగర్, తక్కలపల్లి ఉమాపురం మండలం కేంద్రంతో పాటు 24 గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో మంగళవారం రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలునాయక్... ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కేవలం ప్రజలను మాయమాటలతో ఓటు కోసం పాకు లాడడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే కెసిఆర్ నియంతృత్వ పరిపాలన సాగిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగిందని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయకుండా



కేవలం రాజకీయ లబ్ధి కోసమే సీఎం కేసీఆర్ కుటుంబం పరిపాలనకు ప్రజలందరూ చర్మ గీతం పాడాలని ఆయన సూచించారు. నిరుద్యోగ యువత నేటికి నోటిఫికేషన్లు సక్రమంగా ఏర్పాటు చేయకపోవడం వల్ల అప్పులు చేసి ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితి నెలకొంది అని వాపోయారు. ఒకసారి చేతి గుర్తుకే ప్రజలందరూ ఓటు వేసి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో



చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, ఊరే లక్ష్మణ్, గోపాల్, మహమ్మద్ మజాహర్ అలీ బెగ్, శ్రీకాంత్, జగదీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మహమ్మద్ ఖలీల్, వార్డు సభ్యురాలు రఫియ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలి



**చింతపల్లి నవంబరు 14(మనం న్యూస్):** ఎన్నికల్లో ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలని మాజీ జెడ్పిటిసి సభ్యుడు జంగిటి నరసింహ పేర్కొన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం మదనాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి నేనావత్ బాలునాయక్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం రోడ్ షో నిర్వహించారు. మదనాపురం గ్రామానికి చెందిన 200 మంది కుటుంబాలు మాజీ జెడ్పిటిసి సభ్యుడు జంగిటి నరసింహ సమక్షంలో బాలు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితోపాటు దేరంగుల కృష్ణ నేతృత్వంలో 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు జంగిటి శ్రీనివాసు, ఉప సర్పంచ్ సలీం, లక్ష్మీనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు మాదరగొని వెంకటయ్య, ఉపాధ్యక్షుడు ఆడెపు రవి, అడేపు లక్ష్మమ్మ కుమారులు దితరులు పాల్గొన్నారు

## జడ్.పి.హెచ్.ఎస్ ఖప్రాయపల్లి పూర్వ విద్యార్థుల చేయూత



ఆత్మకూర్(ఎం), నవంబర్ 14 (మనం న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కడకంచి మహేశ్వరి భర్త బిక్షపతి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ ఆపత్కాలంలో మహేశ్వరి కి ఖప్రయపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థులు తమవంతుగా రూ. 23,000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పలపహాడ్ సర్పంచ్ ఆకుల సరిత ముత్యంగౌడ్, లగ్గాని సత్యనారాయణ, పిల్లలమర్రి భాస్కర్, సిహెచ్ నరసింహ, సిహెచ్ అశోక్, జి శ్రీకాంత్‌రెడ్డి, జోగు సత్యం, నరసింహచారి, వెంకటాద్రి, టి.రమేష్, సుధాకర్, మరియు అరుణ, స్వప్న, విజయ, స్వాతి, శారద పాల్గొన్నారు.

## మత్స్యగిరి గుట్ట దేవాలయ అభివృద్ధిని పట్టించుకోని ఎమ్మెల్యే ప్రజలకు ఏం చేస్తాడు

**వలిగొండ, నవంబర్ 14 మనం న్యూస్):** వెంకటాపురం శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ అభివృద్ధి విషయంలో ఏనాడూ కూడా పట్టించుకోని భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి ప్రజలకు ఏం చేస్తాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, పిశాటి అంజిరెడ్డి ప్రశ్నించారు. భువనగిరి నియోజకవర్గానికి 10 సంవత్సరాలుగా ప్రాతినిధ్యం వహిస్తూ వలిగొండ మండలంలోని వెంకటాపురం శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి ఒక్క పైసా కూడా మంజూరు చేయలే దని వారు ఆరోపించారు. ఇప్పటివరకు దేవాలయం దాతల సహకారంతోనే అభివృద్ధి చెందింది తప్ప ఆయన స్వామివారికి ఏ రోజు కూడా ఒక్క పైసా కూడా కేటాయించలేదని వారన్నారు. ఉమ్మడి జిల్లాలో రెండవ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న దేవాలయాన్ని ఏ రోజు కూడా పట్టించుకోకుండా విస్మరించాడని వారన్నారు. దేవుని పట్ల ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి కి చిత్తశుద్ధి లేదని వారన్నారు. అదేవిధంగా వలిగొండ మండల అభివృద్ధి విషయంలో కూడా స్థానిక ఎమ్మెల్యే ఎలాంటి చొరవ చూపలేదని, ఎన్నికలు సమీపించగానే మళ్లీ గ్రామాలు తిరుగుతున్నాడని, ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తుకు వస్తున్నారని ఇక ఎమ్మెల్యే శేఖర్ రెడ్డినీ మండల ప్రజలు నమ్మరని వారన్నారు. అదేవిధంగా వేములకొండ గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పోలీసుల సహకారంతో తన ప్రచారాన్ని నిర్వహించారని, మరి ప్రజల కోసం అభివృద్ధికి పాటుపడితే పోలీసుల సహకారం దేనికని వారు ప్రశ్నించారు. ప్రజలు ఎక్కడ అడ్డుకుంటారు అనే ఒక ఆందోళనతో ఆయన ముందస్తుగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసుకొని ప్రచారం నిర్వహించారని ఇది తగదని వారన్నారు.

## కలసికట్టుగా పని చేద్దాం... గొంగిడి సునీతమ్మను గెలిపిద్దాం...

**- డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**

**యాదగిరిగుట్ట, నవంబర్ 14 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గంలోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి సునితమ్మను గెలిపించుకుందామని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట గొంగిడి నిలయంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి కాంగ్రెస్ బిజెపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అంటేనే ప్రజలకు నమ్మకం అని విశ్వాసమని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై ఉన్నదని అన్నారు. కరుడుగట్టిన బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నటు



వంటి కాంగ్రెస్ బిజెపి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఒక్కటై ఆలేరు నియోజకవర్గంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని 50 వేల ఓట్ల పైచిలుకుతో గెలిపించుకోవాలని గొంగిడి మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. బీఆర్ఎస్ పథకాలను గడప గడపకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుందని బిజెపి పార్టీని ఎవరు ఆదరించ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రచారం హోరు... కాంగ్రెస్ జోరు...

**- ఆలేరు గడ్డ పై ఎగిరేది కాంగ్రెస్ జెండానే..**

**- బీర్ల ఐలయ్య గెలుపే లక్ష్యంగా ప్రచారం...**

**ఆత్మకూర్(ఎం), నవంబర్ 14 (మనం న్యూస్):** నియోజకవర్గ బీర్ల ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపే లక్ష్యంగా పల్లెర్ల గ్రామంలో గడప గడపకు తిరుగుతు హస్తం గుర్తుకు ఓటు వేసి బీర్ల ఐలయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల గురించి ముఖ్యంగా మహిళలకు ప్రతినెల 2500 మీయొక్క ఖాతాలో జమ చేయబడుతుందని, ప్రతి మహిళకి అదేవిధంగా గ్యాస్ 500 రూపాయలకే అందించనున్నదని, మహిళలందరికీ కూడా ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం రైతు భరోసా పేరు మీద రైతులకి రూ. 15,000 కౌలురైతులకు రూ.12000 రూపాయలు అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు, ఇండ్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు, ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు, విద్యా భరోసా కార్డు మీద చదువుకునే పిల్లలకు 5 లక్షల రూపాయలు



అందజేస్తారని ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ తండ నర్సింహా, వార్డ్ మెంబర్లు సోలిపురం నర్సింహా రెడ్డి, పెదగాని వెంకన్న గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు సామ మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు సంఘపాక నర్సింహా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన రవికుమార్, సోషల్ మీడియా ఇంచార్జి సంఘపాక సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ లోడి లింగస్వామి, మాజీ వార్డ్ మెంబర్లు లోడి మల్లేష్, మంటిపెల్లి మచ్చగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదసాని వెంకన్న, వస్తుపుల ఎల్లయ్య, చంద్రయ్య, చీమల ఎంకన్న, వస్తుపుల ఎల్లేష్, శంకర్, సంఘపాక రాజు, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు రాజు, గుండెబోయిన నవీన్, గోపినాధ్, నవీన్ తిమ్మేటి, మల్లేష్, ఎస్.కె జావిద్, మోత్కూర్ నవీన్ మచ్చగిరి పాల్గొన్నారు.